



# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 25 మార్చి 2025 పేజీలు 8


# 227 ప్రభుత్వ భూమిలో..!

# నాడు 'నారు' పోశారు..! నేడు 'నీరు' పోస్తారా..?

## ధరణీ లోపాలతో 227 ప్రభుత్వ భూమి కబ్జాదారులకు మహర్ధశ..

- నాడు హైకోర్టు పరిధిలో ఉండగానే ధరణీ రిజిస్ట్రేషన్‌లకు సాహసించిన రెవెన్యూ..
- నేడు ప్రభుత్వ భూమిని కాపాడుతుందా..? కబ్జాదారులకు కట్టబెడుతుందా..?
- 2020 "ధరణీ" ఏర్పాటు..! అక్రమార్కులకి సర్కారు భూమి కట్టబెట్టే "పాశుపతాస్త్రమా".?
- ధరణీలో "నోషనల్ ఖాతా 'టు' పట్టా..!అన్న లొసుగులతో 227లో ధరణీ రిజిస్ట్రేషన్‌లు..


మాధవ్ పత్తి..

మేడ్చల్ జిల్లా బ్యూరో,

పెన్ పవర్, మార్చి 24:


దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 పోరంబోకు భూమి 353.35 ఎకరాలుగా ఇప్పటికీ నోటీసులు జారీసిన రెవెన్యూ అధికారులు.. ఏ ఉద్దేశంతో 2022లో ధరణీ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియకు తెర లేపారు..? హైకోర్టు పరిధిలో ఉన్న భూమిని, బడా బాబులకు వత్తాసుగా రికార్డులను తారుమారు చేశారా..? 2004 నవంబర్ 1న 227లోని ఎకరాలు 103-83 సెంట్లకు అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సాయినాథ్ సొసైటీ అభ్యర్ధన మేరకు..! ఫైల్ నెంబర్ 'E5/5365/2001, తేదీ: 2024 నవంబర్ 1న సీసీఎల్‌ఏకి ఎన్‌ఓసి కోసం కలెక్టర్ ప్రతిపాదనలు పంపించారు.. ఆతర్వాత సీసీఎల్‌ఏ హైదరాబాద్, "2009 సెప్టెంబర్ 9న" కబ్జాదారులకు దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చింది.. సంబంధిత సర్వే నెం.227 ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ "ఎన్‌ఓసి" నిరాకరించింది..! ఇటు హైకోర్టులో.. అటు సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే "ధరణీ రిజిస్ట్రేషన్‌లు" పట్టా పాసు బుక్కులు జారీచేసిన విషయాన్ని గుర్తు చేస్తూ నివేదిక సిద్ధం చేసింది కూడా రెవెన్యూ అధికారులే..! బహుదూర్‌పల్లి "సేత్వార్ పహాణి" ప్రకారం సర్వే నెం.227లో 353.35 ఎ. పోరంబోకు భూమిగా రికార్డులు నేటి చెబుతున్నప్పటికీ.. హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే ఏ చట్టప్రకారం రెవెన్యూ అధికారులు ధరణీ రిజిస్ట్రేషన్‌లు చేశారు..? దుండిగల్ రెవెన్యూ అధికారులు, హైకోర్టుకు సమర్పించేందుకు (2024 నవంబర్‌లో) సిద్ధంచేసిన 23 పేజీల నివేదికలో స్పష్టంగా పొందుపరిచారు..




మేడ్చల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం..

-2లో

- రూ.2 వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూమికి 2022లో "ధరణీ" రిజిస్ట్రేషన్‌లు షురూ..
- పట్టా పాసు బుక్కులు జారీచేసిన రెవెన్యూ పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారా..?
- ప్రభుత్వ భూమిగా పేర్కొన్న జగన్మోహన్ ఐఏఎస్ 2009 నివేదికకి విలువలేదా..?
- పునర్‌పరిశీలనకి ఆదేశించిన హైకోర్టు ఉత్తర్వులు, పక్కదారి పట్టిస్తారా..?
- ఇరవై ఐదేళ్ళుగా హైకోర్టులో ఉన్న సర్కారు భూమిని కాపాడే అవకాశం చేజారుతుందా..?
- బహుదూర్‌పల్లి సేత్వార్, సెసాల్ పహాణీలో 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగానే..

# ప్రజావాణి అర్జీలు సమర్పించే వారితో..! గౌరవంగా వ్యవహరించాలి..



- మేడ్చల్ జిల్లా అధికారులతో కలెక్టర్ గౌతమ్ పోట్రు..
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్..
- ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం 99 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు..
- కలెక్టరేట్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు..
- కలెక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదులే కాకుండా.. ప్రజా భవన్ ఫిర్యాదులు పరిష్కరించాలి..

-3 లో

# ఖర్గే, రాహుల్ గాంధీతో మంత్రివర్గ విస్తరణ సహా పలు అంశాలపై చర్చించాం

- అధిష్ఠానం పెద్దలతో గంటన్నర పాటు సమావేశం
- తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారని వెల్లడి
- కార్పొరేషన్ చైర్మన్లు, బోర్డుల నియామకంపై చర్చించామన్న మహేశ్ కుమార్ గౌడ్



-3 లో

# 227 ప్రభుత్వ భూమిలో..!

## నాడు 'నారు' పోశారు..! నేడు 'నీరు' పోస్తారా..?
























**తప్పుల తడకగా మారిన "ధరణీ పోర్టల్"లోని పలు అంశాలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం..! వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూముల కబ్జాలకు కారణమైన, ధరణీలోని అంశాన్ని సరిచేయక పోవడానికి రాజకీయ ఒత్తిళ్ళే కారణమా..? ప్రజల ఆస్తులను అక్రమార్కులకు అప్పణంగా కట్టబెట్టడమే ప్రభుత్వ అధికారుల లక్ష్యమా..? బహుదూర్‌పల్లి సర్వే నెం. 227 ప్రభుత్వ భూమిలో మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారుల హాస్యాస్పద వ్యవహార శైలిని పరిశీలిస్తే తెలుస్తుంది.. 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొన్న దుండిగల్ తహశీల్దార్, అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చినప్పటికీ నేటికీ చర్యల్లేవు.. అదే షెడ్డు పక్కనే ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిధులతో(రూ.60 లక్షలు) కమ్మ సంఘం వరకు కలెక్టర్ సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు.. 2022 నుండి 2023 అక్టోబర్ వరకు అదే 227 ప్రభుత్వ భూమిలో ధరణీ రిజిస్ట్రేషన్‌లు.. 2024 జనవరి 8 నుండి 227 ప్రభుత్వ భూములను సాయినాథ్ సొసైటీ సభ్యుల రిజిస్ట్రేషన్‌లు.. కామెడీ కాకపోతే " కావల్ కారు నుండి కలెక్టర్ వరకు 227 ప్రభుత్వ భూమిని కాపాడిన దాఖలాలు ఎక్కడున్నాయో చెప్పండి.. కబ్జాదారులకు కట్టబెట్టడం తప్పు..!**

**- మొదటి పేజి తరువాయి**

బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రభుత్వం ఏ ఉద్దేశంతో "ధరణీ పోర్టల్" రూపొందించిందో కానీ..! ప్రభుత్వ భూముల కబ్జాదారులకు "కామధేనువుగా" మారింది.. దీంతో వేలకోట్లు విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారులకు సొంత చేయడం కోసమే ధరణీ ఏర్పాటు చేశారా..? అసలు ధరణీ అమలు ఉద్దేశమే భూములు కాజేసే ప్రక్రియలో భాగమా..? అనే విషయం ప్రశ్నార్థకంగా తయారైంది..! ఇప్పటికీ తమ పట్టా భూములు కూడా "ధరణీ పోర్టల్‌లో" చూపించడం లేదని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణలు చేసే బాధితులు వందల సంఖ్యలో ఉన్నారు.. జిల్లా అధికారులను కలిసే అవకాశం దొరక్క 85 ఏళ్ళు నిండిన ఓ వృద్ధురాలు కూడా చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు.. సామాన్యులను నట్టేట ముంచిన ధరణీ.. బలిసినోళ్ళకు మాత్రం ఇలా(227 ధరణీ రిజిస్ట్రేషన్‌లు) అనుకూలంగా మారిందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. పేదల భూముల సమస్యకు పరిష్కారం చూపలేని రెవెన్యూ యంత్రాంగం..! దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి "సేత్వార్, సెసాల్" పహాణీలో ఉన్న 353.35 ఎకరాల "పోరంబోకు" భూమిలో..! చట్టంలోని లొసుగులతో ధరణీ రిజిస్ట్రేషన్‌లను 2022 ప్రారంభంలో, కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్డీవో కార్యాలయంలో గుట్టు చప్పుడు కాకుండా చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. ధరణీ రిజిస్ట్రేషన్‌లపై "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలు వచ్చినప్పటికీ..! తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ఏమాత్రం పట్టించుకోలేదు..! బహుశా బడా బాబులకు కమిట్‌మెంట్ అలా కుదుర్చుకున్నారు, కాబోలు అంటూ వ్యంగ్యంగా విమర్శించే వారు లేకపోలేదు.. రైతుల భూముల ధరణీ సమస్యలకు పరిష్కారం చూపలేకపోయినా.. బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు పట్టం కట్టేందుకు, జిల్లా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు స్పష్టమవుతుంది.. ఈ వ్యవహారం వెనుక కోట్లలో చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి..



Government of Telangana

Statement of Encumbrance on Property (EC)

Transation Status Survey Number 227/అ/1/1/1/1/1/1/1/2 : Survey No/ Sub-division no is marked Prohibited for transaction. Please visit https://registration.telangana.gov.in/openProhibitedProperties.html. To get it deleted , Pl apply to Collector in TM 15 module of Dharani portal i.e. Application for grievance relating to land in prohibited property list. .

Statement of Encumbrance on Agricultural land with Survey number 227/అ/1/1/1/1/1/1/1/2 in village of Bahadurpalle Mandal of Gandimaisamma Dundigal District Medchal-Malkajigiri .

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar office/ Document Number/year |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name :డాక్టర్ రేడ్డీస బయొ సైన్సస్ లిమిటెడ్ Khata No : 60291 Survey No : 227/అ/1/1/1/1/1/1/1/2 Extent (Ac. Gts) : 32.0600 Passbook No : T06040050388 | 28/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రేడ్డీస బయొ సైన్సస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201079142 Original survey No - 227/అ/1/1/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 76.3600 Transacted Extent (Ac. Gts) - 32.0600 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 2 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/అ/1/1/1/1/1/1/1 Extent (Ac. Gts) : 76.3600 Passbook No : | 22/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రేడ్డీస బయొ సైన్సస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201019203 Original survey No - 227/అ/1/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 83.3600 Transacted Extent (Ac. Gts) - 7.0000 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 3 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/అ/1/1/1/1/1/1 Extent (Ac. Gts) : 83.3600 Passbook No : | 22/06/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) డాక్టర్ రేడ్డీస బయొ సైన్సస్ లిమిటెడ్ (DR REDDYS BIO SCIENCES LIMITED) (CL) | Transacted through DDMS Transaction No. : 2201079164 Original survey No - 227/అ/1/1/1/1/1 Original Extent (Ac. Gts) - 116.3500 Transacted Extent (Ac. Gts) - 32.3900 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |
| 4 | Pattadar Name :Houses/House Sites Khata No : 30000101 Survey No : 227/అ/1/1/1/1/1 Extent (Ac. Gts) : 116.3500 Passbook No : | 21/04/2023 | Houses/House Sites(Houses/House Sites) (EX) సునీల్ గుప్త (SUNIL GUPTA) (CL) | Transacted through DDMS Transaction No. : 2300034347 Original survey No - 227/అ/1/1/1/1 Original Extent (Ac. Gts) - 118.1000 Transacted Extent (Ac. Gts) - 1.1500 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Gandimaisamma Dundigal |

**బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూనిలో ధరణీ రిజిస్ట్రేషన్‌లు..**

### ఏళ్ళు గడిస్తే..! ప్రభుత్వ భూమి..! పట్టా భూమిగా మారుతుందా..?

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 స్వేథ్వార్, సెసాల్ పహాణీలో 353.35 ఎకరాలు ప్రభుత్వ భూమిగా ఉందని..! ఎన్‌ఓసి కి వెళ్ళిన సాయినాథ్ సొసైటీ సభ్యులకు 'సీసీఎల్ఏ' ఆదేశాలతో "2009 సెప్టెంబర్ 9న అప్పటి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు, స్పష్టతను ఇచ్చినప్పటికీ.. "2020లో ధరణీ" ఏర్పాటులో (నోషనల్ ఖాతా 'టు' పట్టాభూమిగా) ఉన్న లొసుగులను సవరించకుండా.. ధరణీ రిజిస్ట్రేషన్‌లతో అక్రమార్కులకు కట్టబెట్టేందుకే ప్రాధాన్యత కల్పించినట్లు స్పష్టమవుతుంది.. "ధరణీ పోర్టల్" అనేది మోసపూరితమైనదిగా ఎన్నో విమర్శలు వచ్చాయి.. చాలావరకు తప్పులను సవరించిన ప్రభుత్వం..! "నోషనల్ ఖాతా టు పట్టా భూమిగా" మార్చాలనే అంశాన్ని ఎందుకు మార్చలేక పోయారు..? ఈ ఒక్క అంశంతో 1938 నుండి ప్రభుత్వ భూమిగానే ఉంది.. బహుదూర్‌పల్లి సర్వే నెం 227 లోని 353.35 ఎకరాలు, 1951-52 సేథ్వార్ పహాణీలో ప్రభుత్వ భూమిగానూ..! 1955-58 సెసాల్ పహాణీ ప్రకారం పోరంబోకు భూమిగా రికార్డులు నమోదైనట్లు గవర్నమెంట్ ప్లీడర్ వాదనను హైకోర్టు తెలియజేశారు..

### జీవో ఎం.ఎస్ నెం.200, ప్రకారం రిజిస్ట్రేషన్‌లు చెల్లవు..!

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమికి సంబంధించిన పలు కీలక అంశాలను, గవర్నమెంట్ ప్లీడర్ హైకోర్టులో దాఖలు చేశారు.. అదే విషయాన్ని విచారణ సమయంలో తెలియజేశారు.. 1976 ఫిబ్రవరి 18న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏ.పి గెజిట్ నెం.13 ప్రకారం, రెవెన్యూ శాఖ, ప్రత్యేకంగా తీసిన జీవో ఎం.ఎస్ నెం.200 అమలు చేసిందని..! 1976 తర్వాత జరిగిన ఏ రిజిస్ట్రేషన్‌లు చెల్లవని జీవో నెం.200 లో స్పష్టంగా ఉన్నట్లు గవర్నమెంట్ ప్లీడర్ న్యాయస్థానం ముందు ఉంచారు.. అదే విధంగా 1358 యాక్ట్ ప్రకారం జాగీర్‌దారుల భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకున్నట్టు సమాచారం..






























# ప్రజావాణి అర్జీలు సమర్పించే వారితో..! గౌరవంగా వ్యవహరించాలి..

## మేడ్చల్ జిల్లా అధికారులతో కలెక్టర్ గౌతమ్ పోట్రు..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్..
- ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం 99 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు..
- కలెక్టరేట్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు..
- కలెక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదులే కాకుండా.. ప్రజా భవన్ ఫిర్యాదులు పరిష్కరించాలి..



అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 24:** ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైన కలెక్టరేట్‌లో అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారలతో గౌరవంగా వ్యవహరించి దరఖాస్తులు స్వీకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (99) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణిలోనే కాకుండా, ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు.. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఖర్గే, రాహుల్ గాంధీతో మంత్రివర్గ విస్తరణ సహా పలు అంశాలపై చర్చించాం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై చర్చించినట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం గురించి పార్టీ అధిష్ఠానం అడిగి తెలుసుకుందని ఆయన తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పార్టీ అగ్రనేతలతో గంటన్నరకు పైగా సమావేశమయ్యారు. సమావేశం అనంతరం మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఆరోగ్యం, విద్య, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ గురించి ఖర్గే, రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారని చెప్పారు. కార్పొరేషన్ ఛైర్మన్లు, బోర్డుల నియామకంపై చర్చించినట్లు తెలిపారు. అన్ని శాఖలపై సమగ్ర సమాచారాన్ని పార్టీ అధిష్ఠానం అడిగి తెలుసుకుందని ఆయన అన్నారు. త్వరలో అన్ని అంశాలపై ఒక నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై.. సామాజిక వేత్త విజ్ఞప్తి..

## జీహెచ్ఎంసి జంట సర్కిల్‌ల కమిషనర్‌ల తోపాటు జలమండలికి ఫిర్యాదు..

- పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్ ఆవేదన..
- ప్లాస్టిక్ విస్తారాకులు వద్దు.. మోదుగు, అడవి ఆకుల విస్తారాకులే ముద్దు..
- వారాంతపు సంతలోను.. కిరాణా షాపుల్లోనూ నాణ్యత లేని ప్లాస్టిక్ కవర్‌లు..
- ఇంకుడు గుంతల కంటే ముందు.. చెరువుల అడుగున చేరిన ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం..
- చెరువుల అట్టడుగున ఓవైపు రేగడిమట్టి జిగట, మరోవైపు ప్లాస్టిక్ కవర్‌లు..
- నీరు ఇంకుడు లేక పాతాళానికి చేరిన భూగర్భజలాలు..
- ఇరిగేషన్ అధికారుల జోక్యంతో చెరువుల పూడికతీతకి విజ్ఞప్తి..



జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్లాస్టిక్ నియంత్రణపై రవీందర్ ముదిరాజ్ ఫిర్యాదు..

**ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వాలు పలు శాఖలు ప్రజలకు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు.. నాణ్యతా ప్రమాణాలు కలిగిన ప్లాస్టిక్‌ను మాత్రమే వాడాలని అప్పుడప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయి.. అధికారులు అడపాదడపా జరిమానాలు కూడా విధిస్తున్నారు.. అయినప్పటికీ ప్లాస్టిక్ నియంత్రించడంలో అధికారులు విఫలం అవుతున్నారు..మరోవైపు సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికుడు, ఈత(స్విమ్మింగ్) ఒక సాధనంగా పరిగణించి పాఠ్యాంశంగా చేర్చాలని..! అప్పుడే నీటిలో మునిగి మరణాలను నియంత్రించ వచ్చని, కోలా రవీందర్ ముదిరాజ్ కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నారు.. అందులో భాగంగా సోమవారం ప్రజావాణిలో ప్లాస్టిక్ నిషేధంపై పలు శాఖలకు ఫిర్యాదు చేశారు..**

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మార్చి 24:**

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు చెరువుల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్ధాలు కొన్ని రోజుల తర్వాత అట్టడుగుకు చేరుకుని నీరు ఇంకి పోకుండా అడ్డు పడుతుందని, దీనికి తోడు రేగడి మట్టి జిగట తోడై భూగర్భజలాలకు ప్రమాదకరంగా తయారైందని సామాజిక వేత్త పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ప్రజావాణిలో పలు శాఖలకు ఫిర్యాదు చేశారు.. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్‌ల తోపాటు, జలమండలి అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.. ఎక్కడ చూసినా, ప్లాస్టిక్ కవర్‌లు గాలికి కొట్టుకొచ్చి, తీవ్ర ఇబ్బందికరంగా తయారైనట్లు రవీందర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.. అధికారుల నిఘా వైఫల్యం కూడా ఇందుకు కారణంగా వివరించారు.. ప్లాస్టిక్ ప్రాణాంతకమని తెలిసినప్పటికీ..! నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.. అవేర్నెస్ కార్యక్రమాలు ఆ వారానికే పరిమితం చేసి, ఆతర్వాత గాలికి వదిలేస్తున్నారని రవిందర్ ముదిరాజ్ ఆరోపించారు..



కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ప్రజావాణిలో ఉప కమిషనర్‌కి ఫిర్యాదు..

## గ్రౌండ్ వాటర్ పెంచేందుకు.. సామాజిక వేత్త చిట్కా..

సోమవారం ప్రజావాణి ఫిర్యాదుల్లో భూగర్భజలాలు పెంచేందుకు సామాజిక కార్యకర్త సలహాను ఫిర్యాదులో చేర్చారు.. జలమండలి ఎండిని కలిసిన రవీందర్ ముదిరాజ్ గ్రేటర్ పరిధిలో ఉన్నటువంటి చెరువుల్లో మట్టి ప్లాస్టిక్‌తో నిండి, గిన్నెలా మారి గ్రౌండ్ వాటర్ భూమిలోకి పోకుండా అయిందని కావున, చెరువుల్లో మట్టిని తొలగించి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా రెవెన్యూ, జలమండలి, ఇరిగేషన్ శాఖతో సమన్వయం పరుచుకొని, మట్టిని తొలగించి నట్లయితే గ్రౌండ్ వాటర్ పెంచవచ్చని అన్నారు..భవిష్యత్తులో ఒక సంవత్సరం వర్షం పడకపోయినా..! నీటి ఎద్దడిని అధిగమించ వచ్చని రవిందర్ ముదిరాజ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో, పర్యవణ ప్రేమికులు రాములు, అనిల్, పాల్గొన్నారు..




## వారాంతపు సంతలో.. కిరాణా షాపుల్లో..

ప్లాస్టిక్ నిషేధంపై మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని స్పష్టమవుతుంది.. ఎక్కడ చూసినా, ఏ దుకాణం లోనూ, వారాంతపు సంతల్లోనూ నాణ్యత లేని ప్లాస్టిక్ కవర్‌లే దర్శనమిస్తున్నాయని ఫిర్యాదు చేశారు.. ఇలాంటి ప్లాస్టిక్ తయారీ కంపెనీలను ఎందుకు మూసివేయకూడదని రవీందర్ ముదిరాజ్ ప్రశ్నించారు.. ప్లాస్టిక్‌తో తయారు చేస్తున్న ఇస్తారాకులను వివాహాది శుభకార్యాలకు భారీ మొత్తంలో కట్టబెట్టి, ప్రజల ఆరోగ్యానికి హానీ తలపెడుతున్నారని ఆయన ఆరోపించారు..ప్లాస్టిక్ విస్తార్లను నిషేదించి, మోదుగు, అడవి ఆకులతో కూడిన విస్తారాకులను వినియోగించాలని ప్రజావాణిలో రవీందర్ ముదిరాజ్ ప్రదర్శించారు.. నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు ఇస్తార్లు నిర్మూలించాలని తయారీ పరిశ్రమలపై హోల్‌సేల్ దారులపై కఠిన చర్య తీసుకోవాలని ఫంక్షన్ హాల్స్ హోటల్స్ ఆసుపత్రులపై నిఘా ఉండాలని, వారాంతపు సంతల్లో మైక్‌లతో ప్రచారం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు..

# తెలియకుండా ఇలా చేస్తుంటే... జ్ఞాపకశక్తి తగ్గిపోతుందట!

- కొన్ని రకాల అలవాట్లు, పనులతో జ్ఞాపకశక్తిపై ప్రభావం
- తరచూ వాటిని అనుసరించడం వల్ల ఇబ్బందే అంటున్న శాస్త్రవేత్తలు
- వాటిని గుర్తించి మార్చుకోవడం మంచిదని సూచనలు



మన రోజువారీ జీవితంలో చేసే కొన్ని పనులు, కొన్ని రకాల అలవాట్లు, నిర్లక్ష్యం చేసే కొన్ని అంశాలు మన జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపుతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వీటితో మనపై ప్రభావం పడుతుందని ఏమాత్రం గుర్తించలేకుండా, మనకు తెలియకుండానే అనుసరిస్తూ ఉంటామని వివరిస్తున్నారు. ఈ పనులు, అలవాట్లను గుర్తించి, మార్చుకోవడం ద్వారా జ్ఞాపక శక్తిని మెరుగుపర్చుకోవచ్చని సూచిస్తున్నారు. శాస్త్రవేత్తలు, నిపుణులు చెబుతున్న మేరకు జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపే అంశాలేమిటో తెలుసుకుందాం...

**రాత్రి నిద్రకు ముందు సోషల్ మీడియా వాడకం...**

చాలా మంది రాత్రి బెడ్ పైకి చేరగానే... ఫోన్ చేతిలోకి తీసుకుని ఫేస్ బుక్, ఇన్ స్టా, ట్విట్టర్ వంటివాటితో గడుపుతుంటారు. కానీ ఫోన్ స్క్రీన్ నుంచి వెలువడే నీలి రంగు కాంతి.. మనశరీరంలో మెలటోనిన్ ఉత్పత్తిని దెబ్బతీస్తుందని, నిద్రసరిగా పట్టదని, ఇది మెదడుపై ప్రభావం చూపుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మెదడు చురుకుగా పనిచేయాలంటే... బెడ్ పైకి చేరడానికి కనీసం గంట ముందు నుంచే ఫోన్ స్క్రీన్ కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

**మల్టీటాస్కింగ్ (ఒకే సమయంలో ఎక్కువ పనులు చేయడం)**

కొందరు ఒకే సమయంలో వేర్వేరు పనులు (మల్టీ టాస్కింగ్) చేస్తూ ఉంటారు. ఇది కొంత వరకు మంచిదే అయినా... తరచూ గానీ, మరీ ఎక్కువగా గానీ మల్టీ టాస్కింగ్ చేస్తూంటే... ఏకాగ్రతపై, స్వల్పకాలిక మెమరీపై ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెదడుపై ఎక్కువ ఒత్తిడి పడి, కొత్త జ్ఞాపకాలు స్టోర్ అవడానికి సమస్యగా మారుతుందని స్పష్టం చేస్తున్నారు.

**ఉద్వేగాలను అతిగా నియంత్రించుకోవడం...**

తీవ్ర ఒత్తిడి, హాస్యం, ఇతర ఉద్వేగాలను అతిగా నియంత్రించుకోవడం వల్ల మెదడుపై దీర్ఘకాలిక ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా నియంత్రించుకున్నప్పుడు మెదడుపై ఒత్తిడి పెరిగి, కార్టిసాల్ హార్మోన్ విడుదలను ప్రేరేపిస్తుందని అంటున్నారు. ఇది మెదడులోని హిప్పోకాంపస్ భాగాన్ని దెబ్బతీసి, జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపుతుందని వివరిస్తున్నారు.

**నిద్రకు ముందు అతిగా షుగర్ వాడటం**

చక్కెర అతిగా ఉండే శీతల పానీయాలు, పళ్ల రసాలు, ఇతర డ్రింక్స్, స్వీట్లు వంటి వాటిని రాత్రి నిద్రకు ముందు తీసుకుంటే మెదడుపై ప్రభావం పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రాత్రి నిద్రకు ముందు ప్రాసెస్డ్ షుగర్ ను అధికంగా తీసుకుంటే... మెదడులో ఇన్ ఫ్లమేషన్ ఏర్పడుతుందని, ఇది దీర్ఘకాలంలో జ్ఞాపకశక్తిని తగ్గిస్తుందని వివరిస్తున్నారు.

**ఎక్కువ సేపు ఇంట్లోనే గడపడం...**

చాలా మంది ఏమాత్రం సమయం దొరికినా ఇంట్లో రెస్ట్ తీసుకుంటుంటారు. టీవీ చూస్తూనో, మొబైల్ ఫోన్ తోనో గడుపుతుంటారు. ఇలాంటి వారు ఎండ తగలకుండా ఉంటారు. దీనితో వారిలో విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. ఇది మతిమరుపు, డిమెన్షియా వంటి సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**బ్రేక్ ఫాస్ట్ చేయకపోవడం...**

మన శరీరంలో ఎక్కువ శక్తిని వినియోగించుకునేది మెదడే. రాత్రంతా గ్యాప్ తర్వాత ఉదయమే... మంచి పోషకాహారం తీసుకుంటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. అలా కాకుండా ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేయకుండా ఉండిపోతే... మెదడు పనితీరుపై ప్రభావం పడి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గిపోతాయని నిపుణులు చెబుతున్నారు.

**జీపీఎస్ పై విపరీతంగా ఆధారపడటం...**

తెలిసిన ప్రదేశమే అయినా, తెలియని చోటు అయినా పూర్తిగా జీపీఎస్ మీద ఆధారపడితే... మన మెదడులో స్పాషియల్ మెమరీ బలహీనం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మన మెదడులోని హిప్పోకాంపస్ భాగం జ్ఞాపకశక్తికి, నావిగేషన్ సామర్థ్యానికి మూలమని వివరిస్తున్నారు. మనం సొంతంగా దారులు వెతుక్కుంటూ, ఆలోచిస్తూ వెళుతుంటే అది యాక్టివ్ గా మారుతుందని స్పష్టం చేస్తున్నారు.

**సరిగా నీళ్లు తాగకపోవడం...**

శరీరంలో నీటి శాతం సరిగా లేకపోతే... మెదడు పనితీరుపై ప్రభావం పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఏకాగ్రత కోల్పోవడం, మతిమరుపు, మగత, తలనొప్పి వంటి ఎన్నో ఇబ్బందులు తలెత్తుతాయని వివరిస్తున్నారు.

# రైలు నుంచి దూకిన యువతి... హైదరాబాద్‌లో భద్రతపై కేటీఆర్ ఆందోళన

హైదరాబాద్ నగరంలో పట్టపగలు నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకాడటం లేదని, ఇందుకు ఎంఎంటీఎస్ రైలు నుంచి ఒక యువతి దూకిన ఘటనే నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అత్యాచారయత్నం నుంచి తప్పించుకోవడానికి ఓ యువతి కదులుతున్న రైలు నుంచి దూకవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరమని కేటీఆర్ అన్నారు. ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిగేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను డిమాండ్ చేస్తున్నానని 'ఎక్స్' వేదికగా ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీసులు, తెలంగాణ మహిళా-శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ బాధితురాలికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.



ఈ అంశం రైల్వేల పరిధిలో ఉన్నప్పటికీ, ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు అని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నట్లు ఈ ఘటన ద్వారా వెల్లడవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. నేరస్థులు పట్టపగలు దారుణమైన నేరాలు చేయడానికి ఎందుకు భయపడటం లేదని ఆయన ప్రశ్నించారు.అ నంతపురం జిల్లాకు చెందిన యువతి సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు ఎంఎంటీఎస్ రైలులో వెళుతోంది. ఆమె మహిళల కోచ్ ఎక్కింది. ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఘటన జరిగినప్పుడు బోగీలో ఆమె ఒక్కతే ఉండటం గమనించి యువకుడు అత్యాచారయత్నం చేశాడు. దీంతో ఆమె కొంపల్లి సమీపంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందకు దూకింది. గాయపడిన ఆమెను పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పార్లమెంటులో 'ఛావా' స్పెషల్ షో.. సినిమాకు పీఎం మోదీ, కేంద్ర మంత్రులు

హైదరాబాద్ పెన్ పవర్:ఛత్రపతి శంభాజీ మహారాజ్ పై నిర్మించిన బాలీవుడ్ మూవీ 'ఛావా' పార్లమెంటులో ప్రదర్శించనున్నారు. గురువారం (మార్చి 27న) పార్లమెంటు బాలయోగి ఆడిటోరియంలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో ఛావాను ప్రదర్శించే అవకాశం ఉందని సోమవారం (మార్చి 24న) పార్లమెంటు వర్గాలు తెలిపాయి. ఈ ప్రత్యేక ప్రదర్శనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరు కానున్నారు. శంభాజీ మహారాజ్ పాత్ర పోషించిన నటుడు విక్కీ కౌశల్‌తో సహా చిత్రంలోని మొత్తం తారాగణం స్క్రీనింగ్‌కు హాజరయ్యే అవకాశం ఉంది.

**ఛావాను ప్రశంసించిన ప్రధాని మోదీ:**

2025 ఫిబ్రవరి 21న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళన్‌లో ప్రసంగించిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ చారిత్రాత్మక చిత్రాన్ని ప్రశంసించారు ."దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది ఛావా " అని అన్నారు. ఈ గుర్తింపుతో చిత్ర నిర్మాతలు సంతోషించారు. ఈ మూవీ చారిత్రాత్మక గౌరవంగా అభివర్ణించారు. ప్రధానమంత్రి భారీ ప్రశంసలు ఇచ్చిన దాదాపు నెల రోజుల తర్వాత పార్లమెంట్ లో స్పెషల్ ప్రకటన రావడం విశేషం. ఛావా మూవీకి లక్ష్మణ్ ఉతేకర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించారు. ఈ మూవీని మాడ్?డాక్ ఫిల్మ్స్ సుమారు రూ.140కోట్ల బడ్జెట్?తో తెరకెక్కించినట్లు అంచనా. ప్రపంచ వ్యాప్తంగా రూ.700 కోట్ల కలెక్షన్ల సునామీ సృష్టించిందీ చావా.

# ఢిల్లీకి చేరుకున్న రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులకు అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో ముఖ్యమంత్రి సహా పలువురు నేతలు ఢిల్లీకి చేరుకున్నారు.

తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోర్ కమిటీ నేతలు కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారని సమాచారం.

## బోయిన్ పల్లిలో చోరీ

**హైదరాబాద్ పెన్ పవర్:** నెల క్రితం తన తల్లి మృతి చెందడంతో స్వగ్రామానికి కార్యక్రమాల నిమిత్తం వెళ్లిన అంజిరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగిన ఘటన బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బోయిన్ పల్లి లోని సంచారపురి కాలనీలో నివాసం ఉంటున్న అంజిరెడ్డి ఇంట్లో తాళాలు పగలగొట్టిన దుండగుడు బీరువాలో ఉన్న 24 తులాల బంగారంతోపాటు, ఒక కిలో వెండి ఆభరణాలు, 12 నగదు అపహరించుకొని పరారయ్యాడు. ఈనెల 17వ తేదీన మెదక్ లోని చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లినట్లు ఇంటి యజమాని అంజిరెడ్డి తెలిపారు. ఈరోజు ఉదయం ఇంట్లో అద్దెకు ఉంటున్న వారు ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి తనకు సమాచారం అందించారని తెలిపారు. ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న విలువైన బంగారు ఆభరణాలతో పాటు నగదు అపహరణకు గురైందని గుర్తించి పోలీసులకు అంజిరెడ్డి సమాచారం అందించారు. అంజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బోయిన్పల్లి పోలీసులు చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా బోయిన్పల్లి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గుర్తుతెలియని దుండగుడు అర్ధరాత్రి వేళ ఇంట్లోకి ప్రవేశించినట్లు సిసి కెమెరాలు దృశ్యాలు నమోదు అయ్యాయి. వెంటనే నిందితుడు నీ అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని అంజిరెడ్డి పోలీసులను కోరారు.

## ఆ బిడ్డ దీన స్థితికి బాధ్యులు ఎవరు?: హరీశ్ రావు

- ఎంఎంటీఎస్ రైల్లో ఉద్యోగినిపై అత్యాచార యత్నం
- రాష్ట్రంలో ప్రతి నెల 250 అత్యాచార ఘటనలు నమోదవుతున్నాయన్న హరీశ్
- కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని మండిపాటు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఎంఎంటీఎస్ రైల్లో ఉద్యోగినిపై అత్యాచార యత్నం కలకలం రేపింది. ఈ ఘటన యావత్ తెలంగాణ సమాజాన్ని కలచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే... ప్రభుత్వం, పోలీసులు, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

కీచకుడి నుంచి కాపాడుకోవడానికి బాధితురాలు రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడిందని... గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ బిడ్డ దీన స్థితికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అత్యాచార కేసులు పెరిగాయని సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని చెప్పారు. డీజీపీ చెప్పిన లెక్కల ప్రకారం ప్రతి నెల 250 అత్యాచార కేసులు నమోదవుతున్నాయని అన్నారు.

రాష్ట్రంలో ప్రతి రోజు మహిళలు అత్యాచారాలు, వేధింపులు, హత్యలకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకుని చూస్తోందని హరీశ్ విమర్శించారు. మహిళలకు భద్రత కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవాలని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని చెప్పడం కాదని... ముందు మహిళల మాన, ప్రాణాలకు భద్రత కల్పించాలని చెప్పారు.

## గంజాయిని జేఎన్టీయూ మెట్రో స్టేషన్ దాకా తీసుకొచ్చారు..

# కారులో 115 కేజీలు దొరికింది..!




**హైదరాబాద్ పెన్ పవర్:** పోలీసులు ఎంత పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నా గంజాయి స్మగ్లర్లు తగ్గడం లేదు. ఏదో ఒక రూట్లో నుంచి హైదరాబాద్ కు సరఫరా చేస్తూనే ఉన్నారు. అందుకోసం మహిళలను, స్టూడెంట్స్ ను ఉపయోగించుకుంటున్నారు. తాజాగా దుండగులు కారులో ఒకటి కాదు రెండు కాదు 115 కేజీల గంజాయిని కూకట్ పల్లి జేఎన్టీయూ వరకు తీసుకొచ్చి దొరికిపోయారు. వీరితో పాటు ఇవాళ (సోమవారం, మార్చి 24) ముగ్గురు బీటెక్ విద్యార్థులు గంజాయి కేసులో అరెస్టు కావడం సంచలనంగా మారింది.

హైదరాబాద్ జెఎన్టీయు మెట్రో స్టేషన్ సమీపంలో కారులో 115 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. కారులో తెచ్చిన గంజాయిని అమ్మడానికి ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ సి టీమ్ చాకచక్యంగా పట్టుకుంది. ఈ కేసులో పట్టుబడిన గంజాయి డాన్ గా పిలవబడే వ్యక్తి దుగ్యంపూడి శివారెడ్డిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. అదే విధంగా ముగ్గురు బీటెక్ విద్యార్థుల నుంచి కూడా 4 కేజీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నిందితుల నుంచి రెండు కేసుల్లో మొత్తం119 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. పట్టుకున్న గంజాయి విలువ రూ.60 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. గంజాయ తో పాటు కారు, సెల్ ఫోన్ల విలువ మరో 20 లక్షల రూపాయల వరకు ఉంటుందని చెప్పారు. ఒరిస్సా నుంచి పలు రాష్ట్రాలకు గంజాయి సరపరా చేస్తూ గంజాయి డాన్ ముద్రావేసుకున్న దుగ్యంపూడి శివారెడ్డి అనే వ్యక్తి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. శివారెడ్డి గతంలో కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 2019లో 150 కేజీలు, 2022లో 400కేజీలు, 2024లో రెండు మార్లు 240, 120 కేజీలతో ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డాడని తెలిపారు. శివ శంకర్‌రెడ్డి అలియాస్ శివారెడ్డి కొత్తగూడెం భద్రాద్రి జిల్లా భూర్గుపాడు ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ నిందితుడిపై పీటి వారెంట్ కూడ ఉంది.కారులో ఉన్న మరోఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

మరో కేసులో జేఎన్టీయు కేపీహెచ్బి వసంతనగర్ కాలనీలో ముగ్గురు విద్యార్థులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు అద్దెకు ఉంటున్న ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుపగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్ టి ఎఫ్ సీ టీమ్ పోలీసులు దాడులు నిర్వహించి గంజాయిని పట్టుకున్నారు.ఈ కేసులో బి.కాం కంప్యూటర్ సైన్స్ చేసిన కరీంనగర్ జి ల్లా సుల్తాన్‌పూర్‌కు చెందిన రాహుల్ (23) పెద్దపల్లి భూంనగర్ నివాసి పరికిపండ్ల అజయ్ కుమార్, పెద్దాపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలానికి చెందిన తాడిపల్లి అభిలాష్ లను అరెస్టు చేశారు. వీరి వద్ద ఉన్న 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు కేసుల్లోని నిందితులను బాలనగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

## కేసీఆర్ శాసనసభకు హాజరుకావడం లేదని గజ్వేల్ ప్రజలు పాదయాత్రతో వచ్చి ఫిర్యాదు చేశారు: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి, శాసనసభ్యుడు కె. చంద్రశేఖర్ రావు శాసనసభకు హాజరుకాకపోవడం వల్ల తమ నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యలు సభలో ప్రస్తావనకు రావడం లేదని గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన పలువురు తనకు ఫిర్యాదు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ ద్వారా తెలియజేశారు.

గజ్వేల్ నియోజకవర్గం నుంచి నర్సారెడ్డి సారథ్యంలో వందలాది మంది పాదయాత్రగా వచ్చి తనను కలిశారని ముఖ్యమంత్రి తెలిపారు. వారిని చూస్తే ఆనాడు గజ్వేల్ గడ్డపై నిర్వహించిన 'దళిత – గిరిజన దండోరా' కార్యక్రమం గుర్తుకువచ్చిందని ఆయన అన్నారు. కేసీఆర్ సభకు హాజరుకాకపోవడంతో తమ నియోజకవర్గ సమస్యలు సభలో చర్చకు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

ప్రజా సమస్యల పట్ల నర్సారెడ్డి బాధతో, బాధ్యతతో వ్యవహరిస్తున్న తీరు అభినందనీయమని ముఖ్యమంత్రి కొనియాడారు. గజ్వేల్ పట్ల తనకు ప్రత్యేక అభిమానం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆ నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# షాకింగ్.. హైదరాబాద్ కుత్బుల్లాపూర్ చెరువులో రెండు మృతదేహాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లోని కుత్బుల్లాపూర్ చెరువులో రెండు మృతదేహాలు లభ్యం కావడం కలకలం రేపింది. సోమవారం( మార్చి 24) చెరువులో రెండు మృతదేహాలు నీటిపై తేలడం స్థానికులను ఆందోళనకు గురిచేసింది. కుత్బుల్లాపూర్ పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాక్స సాగర్ చెరువులో అనుమానాస్పదంగా రెండు మృతదేహాలు పడి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు.

సమాచారం తెలుసుకున్న పోలీసులు చెరువు వద్దకు చేరుకుని మృతదేహాలను బయటకు తీసి పరిశీలించారు. చనిపోయిన వారిలో ఒకరు సమీపంలో గల ఉమామహేశ్వర్ కాలనీ నివాసితులు నామ్ దేవ్(45)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది.

అర్ధరాత్రి చెరువుకట్ట మీదుగా బైక్ పై వెళ్తుండగా దారి కనపడక పోవడంతో బైక్ తో సహా చెరువులో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. దారి కనపడకపోవడంతో చెరువులో పడిపోయారా లేక ఏదైనా కుట్ర దాగి ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాయచోటి నియోజకవర్గం లో తాగునీటి సమస్య ఎక్కడ తలెత్తకూడదని, నీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి చెప్పారు. సోమవారం నియోజకవర్గంలోని నీటి ఎద్దడి నెలకొన్న పలు గ్రామాలలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పర్యటించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని రాయచోటి నియోజకవర్గం లో నీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు వివరించారు ముఖ్యంగా తీవ్రంగా తాగునీటి సమస్యను గ్రామాలను గుర్తించి వెంటనే పరిష్కారం చేస్తున్నామన్నారు

రాయచోటి మండలం, గొర్లముదివీడు గ్రామం, బాలిరెడ్డిగారిపల్లెలో సోమవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చెప్పడం జరుగుతుందన్నారు.. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో నూతన బోర్లు, పైప్ లైన్లు తదితర నీటి సమస్యకు సంబంధించిన పనులను చేపట్టి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా నేడు బాలిరెడ్డిగారిపల్లెలో నూతన బోరును ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.గాలివీడు మండలం, గరుగుపల్లి గ్రామంలో జరిగిన ఎల్లమ్మ జాతర సందర్భంగా సోమవారం గొల్లవాండ్లపల్లి కు చెందిన శీలం పుల్లయ్య నాయుడు , రమేష్ నాయుడులు ఇచ్చిన విందు కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్రెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.గాలివీడు మండలము నూలివీడు గ్రామం నక్కలవాండ్ల పల్లెకు చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పెద్ద రెడ్డేప్పరెడ్డీ

ఈ మధ్య ఆనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు సోమవారం మధ్యాహ్నం

గాలివీడు పర్యటనలో భాగంగా రాయచోటి నియోజక వర్గ టీడీపీ నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డివారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.రాయచోటి నియోజకవర్గం లోనిచిన్నమండెం మండలం, చిన్నర్సుపల్లి గ్రామంలో జరిగిన దేవర సందర్భంగా సోమవారం చిన్న ర్సుపల్లి గ్రామానికి చెందిన ధాబా అంజి, లడ్డూ యాదవ్ రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ గారు నేడు విందు భోజనానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డిదాబా అంజి, లడ్డు యాదవ్ లు పూల బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలిని పరామర్శించిన సబిత

**హైదరాబాద్ పెన్ పవర్:**

హైదరాబాద్ ఎంఎంటిఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం ఘటనపై గాంధీ ఆసుపత్రి అధికారులను కలిసి, బాధితురాలిని పరామర్శించిన మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో అందాల పోటీలు కాదు. మహిళలకు భద్రత కల్పించాలి రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు.. బస్సులో , ట్రైన్‌లో కూడా మహిళలకు భద్రత కరువైంది మహిళలపై అత్యాచారం కేసులు, క్రైమ్ రేట్ 22 శాతం పెరిగాయి.. మహిళల భద్రతపై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# బాధితురాలిని పరామర్శించిన రైల్వే ఎస్పీ

**హైదరాబాద్ పెన్ పవర్:** అగంతకుడి నుండి తప్పించుకోడానికి ఎంఎం టీ ఎస్ రైల్ నుండి యువతి దూకింది. గాంధీలో చికిత్స పొందుతున్న యువతిని తెలంగాణ జీఆర్పీ ఎస్పీ చందన దీప్తిపరామర్శించారు. చందన దీప్తి మాట్లాడుతూ యువతి పరిస్తితి ప్రాణాపాయం నుండి బయట పడింది. కానీ ఇంకా ఆ భయం నుండి బయట పడలేదు. తెల్లాపూర్ టు మేడ్చల్ ఎంఎంటీ ఎస్ రైల్ లో సికింద్రాబాద్ లో ఎక్కడం జరిగింది. మహిళా బోగీలో ఆమెతో పాటు ఉన్న ఇద్దరు ఇతర మహిళలు అల్వాల్ స్టేషన్ లో దిగిపోయారు. కొంపల్లి సమీపంలోకి రైల్ చేరుకున్న సమయంలో గుర్తు తెలియని యువకుడు ఆమెను బలవంతం చేయబోయాడు. అతడినుండి తప్పించుకునే ప్రయత్నంలో రైల్ నుండి కిందకు దూకినట్లు బాధితురాలు తెలిపింది. ఆ యువకుడు రైల్ లోకి ఎప్పుడు వచ్చాడనే విషయాన్ని బాధితురాలు చెప్పలేక పోతుంది. నాలుగు ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నాం. సీసీ కెమెరాలు దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సేకరణలో రెండు దళాలు ఉన్నాయని అన్నారు.

# లింగపూర్ లో దొంగల హల్ చల్

**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగపూర్ గ్రామం లో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దాదాపు ఎనిమిది ఇండ్లలో దొంతనానికి పాల్పడి నగదుతో పాటు బంగారం వెండి ఎత్తుకెళ్లారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టిం ఆధారం గా విచారిస్తున్నారు.

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ లో నిన్న ఒక్క రోజు రాత్రే ఎనిమిది ఇండ్లలో దొంతనలకు పాల్పడ్డారు.గ్రామం లో నీ కొన్ని కుటుంబాలు తీర్థ యాత్రలకు,జాతరాలకు ఇంటికి తాళం వేసి వెళ్ళారు.అయితే తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసిన దొంగలు ఎనిమిది ఇళ్లలో చోరికి పాల్పడి అందిన కాడికి దోచుకెళ్లారు.అయితే స్థానికులు ఇంటి యజమానులకు తెలియజేసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు విచారిస్తున్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** కారేపల్లి మండలం.. చీమలపాడు అటవీ ప్రాంతంలో విద్యుత్ షాక్ తో మేకల కరుణాకర్ (18) అనే యువకుడు మృతి చెందాడు. జంతువుల వేట కోసం అడవిలో విద్యుత్ తీగలు వేసి ఉండగా ప్రమాదవశాత్తు తగిలి మృతి చెందినట్లుగా స్థానికుల సమాచారం. కారేపల్లి పో?లీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## తల్లికి గుర్తుగా పాదాల నమూనాలు

### అద్దాల అలమరాలో పాద నమూనాలు

### కొడుకు అమిత ప్రేమ

**హైదరాబాద్ పెన్ పవర్:**నవమాసాలు కని పెంచిపోషించిన ఓతల్లిని చనిపొయిన తరువాత కూడా ఆమె గుర్తులు జీవితాంతం గుర్తుండే విదంగా తల్లిపై ప్రేమను ఇలా వినూత్నరీతిలొ చాటుకున్నాడు.. పెంచి పెద్ద చే సిన తల్లి ఇక తనకు కనపడద ని తెలిసిన కొడుకు ఆమె పాదాలను అపురూపంగా చూసుకోవాలను కున్నాడు ఆ కొడుకు. కిందపడి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో ఆమె బతకదని వైద్యులు నిర్ధారిం చగా తల్లి బతికుండగానే పాద ముద్రల అచ్చులు సేకరించి పాద నమూనాలను తయారుచేసి తల్లి మీద ఉన్న ప్రేమను చాటుకున్నా డు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పా ల్వంచలోని మార్కెట్ ఏరియాకు చెందిన అల్లి శరత్ తల్లి లక్ష్మి ఇ టీవల మరణించారు. ఆమె జ్ఞాప కాలను పదిల పరుచుకునేందుకు తల్లి పాద ముద్రలను ఒక అద్దాల అలమరాలో భద్రపరిచి తల్లి దశ దినకర్మల రోజు తన చిన్ననాటి ఫోటోలను ఎగ్జిబిషన్ గా పెట్టి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. అయిదు దశాబ్దాలుగా పట్టణంలో బాలాజీ స్టూడియో నిర్వహిస్తున్న అల్లి రాము సతీమణి దశదిన క ర్మల సందర్భంగా పలువురు రా ముతో పాటు కుమారుడు శరత్ కు సానుభూతి తెలిపి లక్ష్మిపై వారికి ఉన్న ప్రేమానురాగాలను ప్రశంసించారు.

## పలు మండి హోటళ్లల్లో అధికారుల తనిఖీలు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోని పలు మండి రెస్టారెంట్స్ లో జీహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు జరిపారు. బంజారాహిల్స్ లోని అరేబియన్ మండి 36, ఖైరతాబాద్ లోని మండి టౌన్, మండి కింగ్ రాయల్ రెస్టారెంట్లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు తేల్చారు. కిచెన్ పరిసరాలు అపరిశు భ్రంగా ఉన్నట్లు గుర్తించారు. కిచెన్ లో ఎలుకలు, బొద్దింకలు తిరుగుతున్నట్లు గుర్తించారు. పాడైన చికెన్ వాడుతున్నట్లు గమనించారు. నాన్ వెజ్ వంటకాల్లో సింథటిక్ ఫుడ్ కలర్స్ నిర్వాహకులు వాడుతున్నారు. తుప్పు పట్టిన ఫ్రిడ్జ్ లో నాన్ వెజ్ స్టోర్ చేస్తున్నట్లు గుర్తించారు. తుప్పు పట్టిన కత్తులతో కూరగాయలు కటింగ్ చేస్తున్నట్లు గుర్తించారు.

## మేయర్ కనబడడంలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:** జీహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి కనిపించడం లేదంటూ జీహెచ్ఎంసీ ప్రజావాణి లో బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ ఫిర్యాదు చేసారు. విజిటింగ్ హవర్స్ లో జీహెచ్ఎంసీ లో మేయర్ అందుబాటులో ఉండట్లేదపి కార్పొరేటర్ ఆరో?పణ. మా డివిజన్ లో ఉన్న సమస్యలపై మేయర్ దృష్టికి తీసుకెళ్దామంటే అందుబాటులోకి రావట్లేదని అన్నారు. చ మేయర్ విజయలక్ష్మి ఎక్కడా ప్రజలకు అందుబాటులో ఉండట్లేదన్నారు. ప్రజావాణి లో మేయర్ మిస్సింగ్ ఫిర్యాదు తీసుకొని అధికారులు అక్నాలెడ్జ్ మెంట్ ఇచ్చారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు.
జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ విష ప్రచారాన్ని తిప్పికోట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**బిఆర్ఎస్ చేసే విష ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరి పేరు గ్రామాల్లో ప్రదర్శించడం జరుగుతుందని అందుకు సంబంధించిన ఆదేశాలు అధికారులకు ఇచ్చామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గల్లా ఎగేరెస్కొని తిరగాలని సూచించారు. దేశంలో ఎవరు చేయలేని కులం గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేయడమేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై



ఆరోపణలు చేస్తున్నారని పథకాల ద్వారా లబ్ధి పొందుతూ కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేసే వారి పేర్లను బయటపెడతామని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వం మనకున్న ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని ఎలాంటి సిద్ధాంతం లేకుండా బిజెపి ముందుకు పోతుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో జై భీమ్, జై సమ్మిదాన్, జై బాపు అనే కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతి గడపగడపకు పోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసే బాధ్యత కార్యకర్తలు నాయకులపైనే ఉందని, ఆ విధంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# గుండ్లవాగు నుంచి సాగు నీరు రావడంలేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**గుండ్ల వాగు ప్రాజెక్టు నుంచి చివరి సాగు వరకు నీరు వస్తాయనే ఆశతో వరి పంటలు వేసిన రైతులు అరిగోస పడుతున్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో గుండ్లవాగు కింద సాగు చేసిన వరి పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. గుండ్ల వాగు నీటిపై ఆశలు పెట్టుకున్న రైతులు ఆ వాగులో నీళ్లు రాక పొలాలు ఎండిపోవడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. నీరు లేక చేతికి వచ్చిన పంటను సాగు చేయలేక వదిలేస్తున్నట్లు వాపోతున్నారు. పంట పొట్టకు వచ్చే దశలో నీరు లేక ఎండిపోవడంతో రైతులు ఆందోళనలో వ్యక్తం చేస్తున్నారు.

**కళ్ల ముందే ఆశలు ఆవిరి..**

పంటలకు పెట్టిన రూ.వేలల్లో పెట్టుబడులు కళ్ల ముందే ఆవిరవుతుంటే రైతు కంట కన్నీరు అగడం లేదు. దాదాపుగా 180 ఎకరాలకు పైగా వరి సాగు చేశారు. పంట పొట్ట దశకు వచ్చేసరికి గుండ్ల ప్రాజెక్టు వాగులో నీరు రాకపోవడంతో తమ పంట ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.20వేల చొప్పున పెట్టుబడి పెట్టి భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తే నీరు రాక పొలాలు ఎండుతున్నాయని అన్నారు. చివరి పంట చేతికి రాకుండా పోతుందా అనే చిన్న ఆశతో సాగుచేసిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతూ నీటి కోసం ఎదురు చూస్తున్నారు. గత వర్షాకాలంలో కూడా గుండ్ల వాగు వెంబటి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాగు కింద సాగు చేసిన రైతుల పంట పొలాలు కొట్టుకుపోయాయి. మళ్లీ ఈ సీజన్లో సాగు చేస్తే వాగు నుంచి నీరు అందక పొలాలు ఎండిపోవడంతో వర్షాకాలం వస్తే వరద ఉధృతికి పొలాలు కొట్టుకుపోతున్నాయాని, ఎండాకాలంలో నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నీరు లేక పొలం బీటలు వారింది**

నాలుగు ఎకరాల వరి పొలం సాగు చేశాను. మొదట్లో గుండ్లవాగు నుంచి నీరు రావడంతో చివరివరకు నీరు వస్తుందని ఆశతో 4ఎకరాలు సాగు చేశాను. కానీ, పంట చేతికొచ్చే దశలో వాగులో నీరు లేక పొలం మొత్తం ఎండి పోయి బీటలు బారింది. ఇప్పటికైనా బోర్లు వేసుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని అధికారులు, బుర్రి వీరస్వామి అనే రైతు కన్నీరు పెడుతున్నారు..పంటలు నాశనం అయితే ఆత్మహత్య శరణ్యం అంటూ వాపుతున్న రైతు బుర్రి వీరస్వామి.

స్థానిక రేంజ్ ఫారెస్ట్ అధికారులు చాలా ఇబ్బంది గురి చేస్తున్నారు బోర్లు వేయకుండా అంటుకుంటున్నారు. పంట పొలాలకు బోర్లు వేసుకునేందుకు పర్మిషన్ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క,కలెక్టర్ పలుమార్లు వేడుకున్న రైతులు బోర్లు వేయకుండా అడ్డుపడుతున్న ఫారెస్ట్ అధికారులు చాలా ఇబ్బంది పేడుతున్నారని రైతులు వాబోతున్నారు పలుమార్లు అధికారులు, నాయకులను కలిసి ఫిర్యాదులు చేశామని రైతులు వాపోతున్నారు. స్థానిక 40 మంది రైతులు వాపోతున స్పందించి తమ పంట పొలాలకు నీరు బోర్లు వచ్చేలా రైతులను ఆదుకోవాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓ , శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.